క్లుప్తంగా

మంగినపూడిలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

దొనకొండ: మండలంలోని మంగినపూడి, భూమనపల్లి గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ ఖరీఫ్ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం దర్శి నోడల్ అధికారి టి.మానస ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్‌కు రైతులు ఏ విధంగా శాస్త్రవేత్తల సలహాలను సన్నద్ధమవ్వాలో వివరించారు. అదే విధంగా వివిధ పథకాల గురించి తెలిపారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకుని సన్నద్ధం కావాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతులు ముందుగానే పొలాలను లోదుక్కులు దున్నాలని, తద్వారా భూమిని ఆశించే వేరు తెగుల నుంచి పంటలను రక్షించుకోవచ్చన్నారు. అంతేకాకుండా కలుపును సమర్థంగా అరికట్టవచ్చన్నారు. ప్రకృతి విపత్తులతో వచ్చే పంట నష్టాలను ఈ పంట నమోదుతో మాత్రమే రైతులు నష్టాన్ని పొందవచ్చని వివరించారు.

దర్శి సబ్ డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు

దర్శి (కురిచేడు): దర్శి పోలీసు సబ్ డివిజన్ పరిధి దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ, పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఈ నెల 1వ తేదీ నుంచి నెలాఖరు వరకు అమలులో ఉంటుందని డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు, సామాజిక శాంతికి భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు చేపట్టకూడదని సూచించారు. పెద్ద సంఖ్యలో గుంపులుగా చేరి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

ఆలయ భూములకు వేలం

తాళ్లూరు: స్థానిక వేణుగోపాల్ స్వామి దేవస్థాన భూములు కౌలు సాగుకు సోమవారం దేవస్థానం ఆవరణలో వేలం పాట నిర్వహించారు. జె. పంగులూరు గ్రూపు దేవస్థాన ఈఓ శ్రీనివాసరావు సమక్షంలో సర్వే నంబర్ 6412లో 12 ఎకరాల సాగుకు కౌలుపాట నిర్వహించారు. 35 మంది రైతులు పాల్గొన్నారు. అందులో కొత్తపాలెం గ్రామానికి చెందిన కైపు రామకోటిరెడ్డి రూ.1.75 లక్షలకు పాడి కౌలు సొంతం చేసుకున్నారు. మూడేళ్లకు వేలం పాట నిర్వహించినట్లు చెప్పారు. ఏటా రూ.1.75 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ఈఓ తెలిపారు.

జూన్‌లో ఖర్చుల భారం

- అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక కష్టాలు
- తల్లిదండ్రులకు ఫీజుల బరువు
- రైతులకు పంట సాగుకు పెట్టుబడి ఆందోళన

పుల్లలచెరువు: జూన్ మాసం అంటేనే ప్రత్యేకత ఉంది. ఈ మాసంలోనే పాఠశాలలు పునఃప్రారంభం కావడం, వ్యవసాయ పనులు చేసేది. అందుకే ఈ మాసం అంటే అన్ని వర్గాల ప్రజలకు హడల్. కొత్త బ్యాగు, కొత్త పుస్తకాలు, కొత్త షూస్, కొత్త యూనిఫాం కావాలని పిల్లలు ఇంట్లో అడుగుతుంటే ఆ తల్లిదండ్రుల గుండెలు బరువెక్కుతున్నాయి. ఆకాశం వైపు, పొలం వైపు చూస్తూ ఈ ఏడాది పంటలు వేయాలి.. సాగుకు పెట్టుబడి సాయం కోసం ఏర్పాటు చేసుకోవాలన్న ఆలోచన మదిలోకి రాగానే అన్నదాతల కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. ఏటా జూన్ వచ్చిందంటే చాలు పిల్లల తల్లిదండ్రులు, అన్నదాతలు కంటికి కనిపించని శత్రువుతో మానసిక యుద్ధం చేయాల్సిందే. మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా లేక పోవడంతో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. తల్లిదండ్రులు తిన్నా తినకపోయిన వారి పిల్లలను బాగా చదివిద్దాం..అనే ఆలోచనతోనే వారు ఇబ్బందులు పడుతున్నారు. జూన్ మాసం వచ్చిందంటే మధ్య తరగతి కుటుంబాలు, రైతుల్లో ఆందోళన నెలకొంటోంది. పాఠశాలలు, కాలేజీలు పునఃప్రారంభంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం, రైతులకు పంటల సాగులో పెట్టుబడి భారం తప్పడం లేదు. పిల్లలకు ఫీజులు, వసతి ఖర్చులు తలుచుకుని తల్లిదండ్రులు జూన్ వచ్చేసిందంటూ ఆందోళన పరిపాటిగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విధంగా ప్రచారం కూడా చేసుకుంటున్నారు. అందులో భాగంగా రోజూ పదుల సంఖ్యలో పాఠశాలలకు చెందిన బస్సులు విద్యార్థులను తీసుకెళ్లేందుకు గ్రామాలకు వస్తున్నాయి. అదే విధంగా ప్రస్తుతం రైతులు ఖరీఫ్‌లో సాగుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పంట పెట్టుబడికి రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత సంవత్సరం వేసిన పంటల దిగుబడికి ధరలు లేక సరుకులు మార్కెట్‌లో మూలుగుతున్నాయి. మళ్లీ ఇప్పుడు సాగు చేయాలంటే ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. ఇటు వ్యవసాయ పనులు, కాలేజీలు, పాఠశాలల ఫీజుల భారంతో సగటు మనిషి ఆర్థిక ఇబ్బందులు వర్ణనాతీతం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయం, విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికివందనం ద్వారా ఆర్థిక సాయం అందించలేదు. ఈ కారణంగా రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



పొలాన్ని సిద్ధం చేస్తున్న రైతన్నలు

సాగు భారం కానుందా?

రైతులకు సాగు భారం కానుంది. కారణాలు అనేకం. గిట్టుబాటు ధరలు లేక పోవడం, వర్షాలు లేక పోవడం, ప్రభుత్వాలు రైతుల గురించి పట్టించుకోక పోవడంతో వారికి సాగు భారం కానుంది. ఏ పంట సాగు చేయాలన్నా లక్షల్లో ఖర్చు అవుతుంటే రైతు భరించేస్థితిలో లేడు. రైతులు ఇతర పంటలపై మొగ్గు చూపేందుకు ఆసక్తి చూపుతున్నారు. పండ్ల తోటపై, వ్యాపార పంటలపై మొగ్గు చూపుతున్నారు. పత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేసేందుకు రైతులు ఇష్టపడటం లేదు. రైతులు ఇతర పనులు చేయలేక అప్పులు చేసైనా పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది ఆశాజనకంగా వర్షాలు పడుతుండటంతో ఖరీఫ్ పనులపై ఆశ రైతుల్లో పెరుగుతుంది.

ఫీజుల భారం

ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫీజులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బ్యాగుల కొనుగోలుకు నెలవారీ బడ్జెట్ సరిపోవడం లేదు. ఫీజులు, బస్సు రవాణా, పుస్తకాల భారం తడిసి మోపడవుతోంది. ప్రాథమిక స్థాయికి రూ.40 వేలు, ఉన్నత పాఠశాలకు రూ.70 వేలు ఫీజు చెల్లించాల్సి వస్తోంది. కాలేజీలైతే వాటి స్థాయిని బట్టి రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. విద్య ఖర్చులు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా ఉన్నాయి. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అప్పు చేసేనైనా చదివించేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. ఫీజుల వసూళ్లపై ప్రభుత్వం పర్యవేక్షణ కొరవడటంతో కాలేజీ యాజమన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను క్రమబద్ధీకరించడం, ఫీజుల వసూళ్లపై నిఘా వేయడం, ఐటీ దాడులు చేస్తే కొంతమేరకైనా ఫీజుల భారం తగ్గే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

రైతులను దగా చేసిన ప్రభుత్వం



కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. పంట సాగుకు అవసరమైన నగదు చేతిలో లేక పోవడంతో రైతులు అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం అందించక పోవడంతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

– జి.గురునాథం, సీపీఐ మండల కార్యదర్శి, పుల్లలచెరువు

మధ్య తరగతి ప్రజలకు కష్టమే



జూన్ నెల వచ్చిందంటే మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తప్పదు. మరికొద్ది రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న తరుణంలో పిల్లలకు పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయలేక తప్పదు. మిగిలిన నెలలతో పోలిస్తే జూన్ నెలలో ఖర్చులు అధికంగా ఉంటాయి. ప్రభుత్వం ఫీజుల నియంత్రించకుంటే సామాన్య ప్రజలు కార్పొరేట్‌లో చదవలేక, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక మధ్య తరగతి విద్యార్థులకు విద్య కష్టంగా మారే ప్రమాదం ఉంది.

– ఎల్.రాములు, మండల ఉపాధ్యక్షుడు, పుల్లలచెరువు

సాగు హక్కు పత్రాలు ఇవ్వాలి

పెద్దారవీడు: మండలంలో అర్హులైన కౌలుదారులకు సాగుహక్కు పత్రాలు విధిగా ఇవ్వాలని తహసీల్దార్ శైలేంద్రకుమార్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీసీఆర్సీ కార్డులపై అవగాహన సమావేశం వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ కౌలుకార్డుతో భూ యజమానుల హక్కులకు ఎటువంటి నష్టం వాటిల్లదని భూ యజమానులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటో, సాగు చేసే భూ యజమాని పొలం పాస్‌బుక్ జిరాక్స్ కాగితాలు గ్రామ రెవెన్యూ అధికారులు తీసుకోవాలని, కౌలు కార్డు కేవలం 11 నెలల పరిమితితో కౌలు రైతులకు వర్తిస్తుందని వివరించాలన్నారు. ఏఓ బుజ్జిబాయి మాట్లాడుతూ కౌలు రైతు కౌలు చేసే భూ యజమాని అంగీకారంతో కౌలు కార్డు ఇవ్వాలని, కౌలుదారులకు పండించిన పంటపై మాత్రమే హక్కు ఉంటుందని తెలిపారు. ఈ కార్డుతో కౌలు రైతుకు వ్యవసాయశాఖ ద్వారా అమలు చేసే వివిధ పథకాలు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టం పొందేందుకు, పంట రుణాలకి ఉపయోగపడుతుందని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు హక్కు పత్రాన్ని పొందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ, పట్టుపరిశ్రమ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

దర్శి (కురిచేడు): మలేరియా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ సోమవారం దర్శిలోని పాత ఎస్సీ కాలనీలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఎన్. బసవారెడ్డి, యూపీహెచ్‌సీ వైద్యాధికారి ఎంకే చేతన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. ఇంటి లోపల, ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. రాత్రి నిద్రించేటప్పుడు ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. మలేరియా రహిత సమాజమే మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తే అది సాధ్యమని తెలిపారు. హెల్త్ విజిటర్ సుహాసిని, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వర్ పనిచేయక సరుకుల కోసం నిరీక్షణ

కురిచేడు: రేషన్ సరుకుల కోసం ప్రజలు పరేషాన్ అవుతున్నారు. రేషన్ షాపులకు వెళ్లిన తర్వాత అక్కడ సర్వర్ పనిచేయక, షాపు వద్ద నుంచి తిరిగి వెళ్లలేక, అక్కడే ఉండలేక కార్డుదారుల ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి. రెండో రోజు సోమవారం గంటల తరబడి సర్వర్ రాకపోవటంతో కార్డుదారులకు నిరీక్షణ తప్పలేదు. కొందరు డీలర్లు సర్వర్ కోసం ఎదురు చూసి రాదని నిర్ణయించుకుని కార్డుదారులను వెనక్కు పంపి రేషన్ షాపులను మూసివేశారు. కార్డుదారులు తప్పని పరిస్థితిలో వెనక్కు వెళ్లాల్సి వచ్చింది. స్థానిక రేషన్ షాపు 10లో కార్డుదారులు గంటల తరబడి అక్కడే ఉండిపోయారు. సర్వర్ వచ్చిన తర్వాత సరుకులు తీసుకెళ్లారు. ఎన్నడూ లేని విధంగా రేషన్ కష్టాలు మొదలయ్యాయని, రేషన్ షాపుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని పలువురు కార్డుదారులు వెనక్కు వెళ్లారు.



సర్వర్ పనిచేయక మూసివేసిన రేషన్ షాపు


వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ

తాళ్లూరు: మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, ఉప సర్పంచ్ వీరమాసు రాముడు తండ్రి వీరమాసు అంజయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఆ పార్టీ మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ధైర్యం నింపారు. సర్పంచ్ షేక్ వలి, ఉప సర్పంచ్ పులి .ప్రసాద్‌రెడ్డి, అడ్వకేట్ నాగమల్లేశ్వరరెడ్డి, కొర్రపాటి విష్ణు పాల్గొన్నారు.




అంజయ్యకు నివాళులర్పిస్తున్న సుబ్బారెడ్డి

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



తాళ్లూరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దొనకొండలో మాట్లాడుతున్న కన్వీనర్ కాకర్ల

తాళ్లూరు: ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన దర్శిలో జరగనున్న వెన్నుపోటు దినం పోస్టర్‌ను స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్ సిక్స్‌తో పాటు 136 హామీలను అమలు చేస్తామని చెప్పి వాటిని గాలికి వదిలేసి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. దర్శిలో జరగనున్న కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్‌లు కోట శివలక్ష్మి, వెంకటరామిరెడ్డి, షేక్ వలి, ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ అనపర్తి ప్రభుదాసు, గంగమ్మ తల్లి ఆలయ మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పూనూరి దేవదానం, అడ్వకేట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి, కొర్రపాటి విష్ణు, సయ్యద్ లతీఫ్, పులి రమణారెడ్డి, ఎస్.కొండారెడ్డి, నారాయణ శెట్టయ్య, ఎస్.వెంకట్రావు, మన్నేరెడ్డి, యాడికి యలమందారెడ్డి, ఎర్రయ్య, పూర్ణయ్య పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు విస్మరించిన కూటమి

దొనకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెడుతూ, కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాలను గాలికి వదిలేశారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి తెలిపారు. దొనకొండలో ఆయన కార్యకర్తలతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లిన వారిలో వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి..అని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదేశాల మేరకు దర్శిలో ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు తరలివచ్చి విజయవతం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. జిల్లా యాక్టివ్ సెక్రటరీ బత్తుల వెంకట సుబ్బయ్య, దర్శి బూత్ కమిటీ అధ్యక్షుడు కాలూరి రమణయ్య, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కసిబిసి నాగరాజు, తాల్లూరి నగేష్, వడ్లమూడి బుజ్జి, గొంగటి పోలిరెడ్డి, షేక్ రసూల్, తేలుకుట్ల బాలవీరారెడ్డి, గుడిపాటి నాసరయ్య, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, మోడి బాలయ్య, గుడిమెట్ల విజయ్ పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవం జయప్రదం చేయాలి

దర్శి (కురిచేడు): వెన్నుపోటు దినం ఈ నెల 4వ తేదీ దర్శిలో జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు దర్శి పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని వివరించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర మున్సిపాలిటి వింగ్ కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.దేవప్రసాదు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొల్లా విజయభాస్కర్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ అమీన్‌బాషా అలియాస్ మిల్లర్ బుజ్జి, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ బండి గోపాల్‌రెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షుడు ముత్తినీటి సాంబయ్య, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మున్సిపల్ కౌన్సిలర్లు బాబూరావు, మోహన్‌బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, పాణెం మజ్నువలి, రవి, మురళి, రాజేష్, సందిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, అన్నవరపు రవి, శ్రీను పాల్గొన్నారు.

ముండ్లమూరు (కురిచేడు): దర్శిలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి కోరారు. ముండ్లమూరు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు దర్శి పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ పి.రత్నరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మేడికొండ జయంతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూదిదేవర అంజయ్య, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి, ఉల్లగల్లు మాజీ సర్పంచ్ అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, డగ్లస్ పాల్గొన్నారు.

కురిచేడు: దర్శిలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు . కురిచేడు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డితో కలిసి ఆయన నిర్వహించారు. వెంకట సుబ్బయ్య మాట్లాడారు. మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపటీసీలు, జెడ్పీటీసీలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, ఎంపీటీసీలు ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగిరెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు పి. సాంబశివరావు, నాయకులు ఎన్వీ నాగిరెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, ఓబులరెడ్డి, వెంకటేశ్వర్లు, అంకే గోపాలకృష్ణ, కోలా సంతోష్‌కుమార్, రమణారెడ్డి, వెంకట నారాయణ, నరసింహ, పి. నాగిరెడ్డి, షేక్ మౌలాలీ, వెంకట్రావు, కాశీం పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆ పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని శివసదనం అతిథి గృహంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి దూదేకుల రసూల్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గొల్మారు రాజశేఖర్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ రమణారెడ్డి, షరీఫ్, న్యామతుల్లా బేగ్, నెమిలయ్య పాల్గొన్నారు.



ముండ్లమూరు: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి



దర్శి: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కురిచేడు: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



పెద్దదోర్నాల: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మర్రివేముల హెచ్‌ఎంగా సుగ్రీవు మస్తాన్‌రావు

పుల్లలచెరువు: మండలంలోని మర్రివేముల జెడ్పీ స్కూల్ హెచ్‌ఎంగా సుగ్రీవు మస్తాన్‌రావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. పుల్లలచెరువు మెయిన్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా ఎం.పూర్ణయ్య బాధ్యతలు చేపట్టారు. పలువురు ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలను చేపట్టిన హెచ్‌ఎంలను అభినందించారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే వేసవి శిబిరాలు



మోహన్‌రావును సన్మానిస్తున్న బాలోత్సవం నిర్వాహకులు

దర్శి (కురిచేడు): బాల బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పేర్కొన్నారు. సోమవారం బాలోత్సవం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యతో పాటు సమాజంపై బాధ్యత, శాస్త్రీయ భావాలు వారిలో పెంపొందించేదుకు బాలోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు టీవీలు, సెల్‌ఫోన్లకు పరిమితమై లోకజ్ఞానాన్ని విస్మరించకుండా ఉండేందుకు వేసవి శిబిరాలు ఉపయోగపడతాయని తెలిపారు. మార్కులు, ర్యాంకులు, ఉద్యోగ వేట, విదేశాలకు పరుగు రందిలో పడిన పిల్లల జీవితాలు సమాజంలో జరుగుతున్న మార్పులు, కుటుంబాల్లో వస్తున్న ఒడిదుడుకులు, తమ జీవితాల్లో ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించుకోలేక ఆత్మహత్యల వైపు కొట్టుకుపోతున్న పరిస్థితి ఉందని తెలిపారు.

ఒకప్పుడు ఇటువంటి సమస్యలకు పరిష్కార వేదికలుగా విద్యాసంస్థలు ఉండేవని, విద్యారంగం ప్రైవేటీకరణగా మారుతున్న సమాజంలో విద్యావ్యవస్థతో పాటు తల్లిదండ్రుల్లో కూడా వచ్చిన మార్పులు పిల్లలను వీటికి దూరం చేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సినిమాలు, టీవీలు, ఫోన్లలో చూసే అత్యధిక అంశాలు క్రూరంగా, దారుణంగా, హత్యలు చేసే అంశాలు, కుట్రలు, కుతంత్రాలు వారి మనసుల్లో బలంగా నాటుకుంటున్నాయన్నారు. ప్రేమ పేరుతో ఆడపిల్లలను అమానుషంగా వేధించి హత్య చేసే సంస్కృతి పెరిగేందుకు ఇవి కారణమవుతున్నాయన్నారు. తాగుడు, జూదం, బెట్టింగ్, మత్తుపదార్థాలు సేవించటం వంటివి విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలాంటి స్థితిలో పసి వయసు నుంచి ఎదుటి వారిని గౌరవించటం, పొరుగు వారితో స్నేహం, సౌభాతృత్వం, ఐక్యత, మతసామరస్యం, మూఢ నమ్మకాలకు దూరంగా శాస్త్రీయ భాగాల వైపు మరలటం వంటి అనేక అంశాలు వారికి ప్రత్యేకంగా బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే కాలంలో ప్రతినెలా రెండు రోజుల పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామని, తల్లిదండ్రులు వీటిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులుగా పాటలు పాడి, నేర్పించిన ప్రజానాట్యమండలి నాయకులు ఉప్పు మోహన్‌రావును బాలోత్సవం నాయకులు ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు కేవీ పిచ్చయ్య, ఆదినారాయణ, నాగేశ్వరరావు, లక్ష్మి, రమ పాల్గొన్నారు.

పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

యర్రగొండపాలెం: అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ సీనియర్ నాయకుడు టీసీహెచ్ చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ డి.మంజునాథరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని సీఎం చంద్రబాబు పదేపదే ఉచ్ఛరిస్తున్నారని, అపార అనుభవం ఉన్న ఆయనకు ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా..అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో 32 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందని, అందులో 50 శాతం కూడా పూర్తి కాలేదని, నిలిచిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ప్రకారం నివేశన స్థలాలు కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు కేవీ కృష్ణగౌడ్, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు